# కాంగ్రెస్‌ని ప్రజలు నమ్మరు

- బీఆర్ఎస్ ఢిల్లీలో లేదు.. గల్లీలో లేదు..
- బీజేపీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలభివృద్ధి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

8




తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, డిసెంబర్ 14, 2025 | సంపుటి-2 సంచిక-366 పేజీలు-08

The Largest Readers Local Digital Daily





# సిరి అక్షర ప్రభంజనం!

3

## సామాన్యుల పాలిట వరం

- డిజిటల్ పత్రికా రంగంలో సంచలనం
- అవినీతిపై అలుపెరుగని సమరం
- ఎవరికి తలవంచని నైజం
- లక్షలాది వీక్షకుల మదిలో చిరస్మరణీయం
- ఏడాది పయనంలో ఎన్నో విజయాలు




**● సిరి పత్రికా పాఠక దేవుళ్లకు శతకోటి నమస్కారాలు ●**

నాడు, నేడు, ఏనాడూ సమాజంలో పత్రికలది ప్రధాన పాత్రే.. ఎన్నో ఉద్యమాలకు అక్షర చుక్కానిలా పత్రికలు నిలిచాయనడంలో అతిశయోక్తి లేదు. నాటి స్వాతంత్ర్య పోరాటం నుంచీ నేటివరకూ పత్రికలదే కీలక భూమిక..మారుతున్న కాలానికి అనుగుణంగా పత్రికా రంగంలోనూ పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుత ఆధునిక సమాజంలో డిజిటల్ మీడియా ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది.. పత్రికలూ ఆ దిశగా ఇప్పటికే అడుగులు వేస్తున్నాయి. సోషల్ మీడియా అంతకంతకూ విస్తృతమవుతున్న తరుణంలో ఆ సాంకేతికను అందిపుచ్చుకొని ఇప్పటి వరకు ఎవరూ చేయని విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో సిరి డిజిటల్ పత్రిక ఏర్పాటుకు అంకురార్పణ చేయడం జరిగింది... మెతుకు సీమ ప్రజా గొంతుకగా అలుపెరగని అక్షర సమరాన్ని సాగిస్తోంది... ఒత్తిళ్లకు తలవంచని నైజం.. బెదిరింపులకు నెరవని ఇజం.. ఏ పార్టీ జెండాకు సలాం కొట్టని నిష్పక్షపాతం, అవినీతిని చీల్చిచెండాడే పాశుపతాస్త్రం... అధికార యంత్రాంగం పనితీరులో మంచిచెడులను విశ్లేషిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసే విజిల్ బ్లోయర్. ప్రభుత్వ పాలనలో లోపాలు, లొసుగులను ఎత్తి చూపుతూ... జనాన్ని నిరంతరం చైతన్యపరిచి వెలుగులు పంచే దివిటి. బాధితుల పక్షాన నిలబడే ఆత్మబంధువు... అభాగ్యులకు ఆపన్నహస్తం అందిస్తూ... వర్ధమాన రాజకీయ, సామాజిక అంశాలను ఎల్లవేళలా ఖచ్చితత్వంతో మీ ముందు ఉంచుతూ ముందుకు సాగుతోంది...సిరి దినపత్రిక రెండో వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంలో మా పట్ల ముమ్ముందు ఇదే ప్రేమ, ఆదరణ కొనసాగుతాయని సిరి యాజమాన్యం భావిస్తోంది.

# భారీ పోలీస్ బందోబస్తు

- సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా
- పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో పార్కింగ్ ఏర్పాటు
- ఓటింగ్ కేంద్రాల వద్ద ప్రచారాలు చేయొద్దు
- పోలీస్ అధికారులకు నాయకులు సహకరించాలి
- జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్

8



రెండో విడత పంచాయతీ ఎన్నిలకు భారీ పోలీస్ బందోవస్తు ఏర్పాటు చేస్తున్నాట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ అన్నారు. తూప్రాన్ మండలంలో స్థానిక సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున సోమవారం రోజు పోలీస్ అధికారులతో ఎస్పీ సమావేశం ఏర్పాటు చేశారు. తూప్రాన్ మండలంలో గొడవలుజరిగే గ్రామాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటింగ్ కేంద్రాల వద్ద ప్రచారాలు చేయరాదని పోలీస్ అధికారులకు ప్రజలు నాయకులు సహకరించాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలక్షన్లు జరిగే విధంగా అందరూ సహకరించాలన్నారు.

తూప్రాన్, సిరి న్యూస్



# ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నూతన డివిజన్లు

- పటాన్ చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్

6



# మాయమాటలు నమ్మి గ్రామాన్ని ఆగం చేయొద్దు

- 17న ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మర్రి సుజాత కృష్ణారెడ్డి




## మేనిఫెస్టో..

గ్రామంలో ప్రచారంలో భాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థి మర్రి సుజాత కృష్ణారెడ్డి కొన్ని అంశాలతో మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగింది. నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే మేనిఫెస్టో చెప్పిన విధంగా తూచా తప్పకుండా పాటిస్తానని ఉంగరం గుర్తుకి ఓటేసి గెలిపించగలరని మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.

శివంపేట్ డిసెంబర్ (13 సిరి న్యూస్) : 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఉసిరిక పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మర్రి సుజాత కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఇంటింటి ప్రచా రని విస్తృతంగా నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తనను గెలిపించినట్లయితే గ్రామాభివృద్ధి నా లక్ష్యం... అని పని చేసిచూపిస్తానని పేర్కొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారమే మొదటి కర్తవ్యం

గ్రామ ప్రజల రోజువారీ ఇబ్బందులను ఎప్పటి నుంచో దగ్గరగా గమనిస్తున్నానని, సర్పంచ్ పదవి దక్కితే వేగవంతమైన స్పందనతో ప్రభుత్వ తన సొంత నిధులతో



సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

### ప్రతి కుటుంబ అభివృద్ధే ప్రధాన లక్ష్యం...

తాగునీటి కొరత తీర్చడం, మురికి కాలువల మరమ్మతులు, చెత్త సేకరణ వీధీ లైట్లు, నూతనంగా సిమెంట్ రోడ్ల విస్తరణ వీటన్నింటినీ ప్రాధాన్యంగా చేపట్టనున్నట్టు చెప్పారు. అదేవిధంగా స్వచ్ఛ గ్రామ పథకం పర్యవేక్షణ వృద్ధులు వికలాంగులకు సులభమైన పింఛన్ సేవలు మహిళా సంఘాల బలోపేతం వంటివి తమ ప్రణాళికలో భాగ మని వెల్లడించారు. ప్రజా నిధులను పూర్తిగా పారదర్శకంగా వినియోగిస్తామని హామీ ఇచ్చారు.







# సిరి అక్షర ప్రభంజనం!



- డిజిటల్ పత్రికా రంగంలో సంచలనం
- అవినీతిపై అలుపెరుగని సమరం
- ఎవరికి తలవంచని నైజం
- లక్షలాది వీక్షకుల మదిలో చిరస్మరణీయం
- ఏడాది పయనంలో ఎన్నో విజయాలు

## సామాన్యుల పాలిట వరం

సిరి దినపత్రిక ఆవిర్భవించిన ఏడాది వ్యవధిలోనే ఎన్నో సంచలన కథనాలు... మరెన్నో విజయాలు దక్కాయని చెప్పేందుకు సంతోషిస్తున్నాము. నేటి పోటీ ప్రపంచంలో పత్రికను నడిపించడం అంత ఆషామాషీ కాదు. కష్టనష్టాలు, వ్యయ ప్రయాసాలతో కూడినా ఇసుమంత లాభాపేక్ష లేని పయనం. అయినప్పటికీ ప్రజా శ్రేయస్సే పరమావధిగా భావించి మొక్కవోని ధైర్యంతో ఒక్కో అడుగు వేస్తున్నాం. ప్రారంభం నుండే దూకుడు ప్రదర్శిస్తూ ఎన్నో సంచలనాత్మక కథనాలను ప్రచురించాం. అనతికాలంలోనే ప్రజాభిమానాన్ని పొంది సందేశాత్మక కథనాలతో పాటు పాలనలో నేతల నిర్లక్ష్యం...అధికారుల అలసత్వంపై నిరంతర పోరాటం చేశాం. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా భావించి ప్రచురించిన కథనాలకు ఎన్నో స్పందనలు.. ప్రశంసలు లభించాయని గర్వంగా చెబుతున్నాం.

సిరి దినపత్రిక ప్రారంభించినప్పుడు ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదురయ్యాయి. అయినా మొక్కవోని ధైర్యంతో కొద్దిమంది పాత్రికేయులతో ప్రయాణం మొదలుపెట్టి ఏడాది కాలం పూర్తయ్యే నాటికి ప్రధాన పత్రికలకు ధీటుగా అక్షర సైనికులను తయారు చేసుకున్నాం. పటిష్టమైన కథనాలు అందించే పాత్రికేయులు, అద్భుతమైన పేజీ మేకింగ్‌తో డెస్క్ సిబ్బంది సహకారంతో ప్రభంజనం సృష్టించడం జరిగింది. ఇంతింతై వటుడింతయై అన్నట్లు కొద్దిమంది వీక్షకులతో ప్రారంభమైన సిరి పత్రిక..అతికొద్ది రోజుల్లోనే ఏకంగా 1,80,000 పైగా వీక్షకులను పొందిన ఘనత కేవలం సిరి పత్రికకే దక్కింది. ఇదే పంథాను కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నాం.



## ఎన్నో ఆటుపోట్లు..ఎన్నో విజయాలు..

సిరి పత్రిక ప్రారంభం నుండి వార్తల సేకరణలో గానీ, మేనేజ్‌మెంట్ నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాం. అయినా పట్టువదలని విక్రమార్కుడి లాగా క్వాలిటీ పేజీలు, విశ్లేషణాత్మకమైన కథనాలు అందించడంలో ఎన్నడూ వెనకంజ వేయలేదు. మా పత్రికలో వస్తున్న కథనాలతో ప్రజల్లో చైతన్యం తీసుకు రాగలిగాం. డిజిటల్ పత్రికపై ఉన్న చిన్నచూపును రూపుమాపేలా విభిన్న కథనాలను, కుంభకోణా లను, మానవీయ కోణాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తేవడంతో అటు అధికారుల్లో, ఇటు పాలకుల నోట్లో నాలుకలా సిరి పత్రిక మారిందని గర్వంగా చెబుతున్నాం. ప్రజా సమస్యలపై రాసిన ప్రతి కథనానికి అధికారుల్లో కదలిక వచ్చి సమస్యను పరిష్కరించేలా కృషి చేశాం. ప్రారంభంలో నాలుగు పేజీలతో ప్రారంభించినా... అచిరకాలంలోనే 12-14 పేజీల వరకు వార్త సేకరణ చేసే స్థాయికి చేరుకున్నాం. ఇదంతా మా పత్రిక విలేకరుల కృషి, డెస్క్ సిబ్బంది సహకారం మాత్రమేనని చెప్పకతప్పదు. పాఠక మహాశయుల గుండెల్లో నిలిచిపోయేలా సిరి*ని తీర్చిదిద్దామనడానికి సగర్వంగా చెబుతున్నాం. ఇకముందు కూడా మరెన్నో అద్భుతమైన మరెన్నో కథనాలతో *సిరి దినపత్రిక కొనసాగుతుందని పాఠక మహాశయులకు వినమ్ర పూర్వకంగా హామీనిస్తున్నాం.



ఇట్లు మీ...
శివశంకర్ రావు
మేనేజింగ్ డైరెక్టర్
'సిరి' డిజిటల్ దినపత్రిక

# హనుమాన్ ఆలయాలలో పూజలు అన్నదానం

- ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ కార్యాం లో భాగస్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ







**కౌడిపల్లి డిసెంబర్13 ( సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామానికి చెందిన చింతకుంట మల్లేశం, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు..

# ఎస్సీ మహిళల రిజర్వేషన్ స్థానాలలో..

- ఉప సర్పంచుల కోసం ఓసి, బీసీ నాయకుల పోరాటం

**మనోహరాబాద్, డిసెంబర్ 13. సిరి న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని మనోహరాబాద్ మండలంలో ఎస్సీ, మహిళల సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఉన్న గ్రామపంచాయతీలలో ఉపసర్పంచ్ పదవుల కోసం ఓసి, బీసీ నాయకులు ముమ్మరంగా పోరాటాలు చేస్తున్నారు. భారీ ఎత్తున డబ్బులు పంపిణీ చేసుకుని గెలుపే లక్ష్యంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఆయా గ్రామాలలో డబ్బు బలం, అంగబలం ఉన్న నాయకులు తాము ఉపసర్పంచులుగా పదవులను దక్కించుకోవడానికి మెజార్టీ వార్డు మెంబర్లను గెలిపించుకోవడానికి భారీ ఎత్తున డబ్బు, మద్యం పంపిణీకి సిద్ధమవుతున్నట్టు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. దీంతోపాటు అవసరమైతే మెజారిటీ వార్డు మెంబర్ల మద్దతు కోసం లక్షలాది రూపాయలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ కు చెప్పు పవర్ ఉన్నందున ఎట్టి పరిస్థితులలో ఉపసర్పంచ్ పదవి దక్కించుకొని చక్రం దింపడానికి ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా వీధి భవితవ్యం నేడు సాయంత్రం తెలిసిపోతుంది.

# మంత్రిని కలిసిన మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



**సదాశివపేట. డిసెంబర్ 13. (సిరి న్యూస్) :** శనివారం నాడు మాజీ వైస్ చైర్మన్ ఎంకతల శ్రీనివాస్ గౌడ్ ఆరోగ్యశాఖ మంత్రిని దామోదర్ రాజనర్సింహను మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛం ఇచ్చి కలిశారు. కలిసిన వారిలో రాము, నర్సింగ్ రావు, పాపయ్య గౌడ్, శేఖర్ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు కార్లు ఢీ







**నార్సింగి, డిసెంబర్ 13 (సిరి న్యూస్) :** దుబాయ్ వెళుతున్న సోదరునికి ఎయిర్ పోర్ట్ కు దింపడానికి వెళుతూ విరామం కోసం కారును నిలుపగా, వేగంగా వచ్చిన మరో కారు ఢీ కొట్టగా దుబాయ్ పోవాల్సిన అతనితో పాటు పలువురు గాయపడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం కోరిపాక గ్రామం, జక్కన పల్లి మండలానికి చెందిన బొమ్మకంటి శివసాయి దుబాయ్ వెళుతుండగా అతని సోదరుడు రుద్రగాని వంశీ కృష్ణ (డ్రైవర్) మరో ఇద్దరితో ఎయిర్ పోర్ట్ కు మారుతి బ్రేజా కారులో బయలుదేరాడు. మార్గ మధ్యలో 3:30 గం లకు నార్సింగి శివారులో మూత్ర విసర్జన కోసం ప్రయాణిస్తున్న కారును రోడ్డు పక్కగా నిలిపారు. కారును నిలుపగా శివ సాయి, పృధ్వీరాజ్ కారు వెనకాల నిలబడ్డారు. ఇంతలో కామారెడ్డి నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న మారుతి బాలెనో కారును డ్రైవర్ బీ. మనోజ్ కుమార్ తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ నిలిపి ఉన్న కారును వెనుక నుంచి ఢీ కొట్టగా శివసాయి, పృధ్వీరాజ్ లకు కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. కారును ఢీ కొట్టగా కారు ముందర తన ద్విచక్ర వాహనాన్ని ఆపి ఉన్న అశోక్ కుమార్ ను ఢీ కొట్టగా అతని తలకు గాయం అయింది. ప్రమాదం లో గాయపడిన పృధ్వీ రాజ్, శివ సాయి లకు నార్సింగి లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ కు తరలించారు. వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు.

# జీనియస్ స్కూల్‌కు రాష్ట్రస్థాయి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు



**సదాశివపేట. డిసెంబర్ 13. (సిరి న్యూస్) :** బ్రెయిన్ ఎడ్యుకేషనల్ మ్యాగజైన్ హైదరాబాద్ హైటెక్స్ లో నిర్వహించిన ఎడ్యుకేషన్, ట్రైనింగ్ రిసోర్సెస్ , టెక్ ఎక్స్పో 2025 కార్యక్రమం లో బెస్ట్ అకాడమిక్ ఎక్సలెన్స్ , బెస్ట్ ఎమర్జెంట్ స్కూల్ మరియు బెస్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్కూల్ గా 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్ర స్థాయి స్కూల్ ఎక్సలెన్స్ అవార్డ్ ను జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ కు ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని టాప్ 20 అత్యుత్తమ స్థాయి పాఠశాలలో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నిలబడి ఈ అవార్డును గెలుపొందింది. ఈ అవార్డ్ ను బ్రెయిన్ ఫీడ్ ఎడ్యుకేషనల్ మ్యాగజైన్ చీఫ్ ఎడిటర్ బ్రహ్మం కాకాని నుండి జీనియస్ స్కూల్ తరుపున పాఠశాల కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రీతి అందుకున్నారు.



# నమ్ముకున్న కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా

- నల్లవల్లిలో గ్యాస్ సిలిండర్ పేలిన కార్యకర్త కు 50,000 ఆర్థిక సహాయం
- అనారోగ్యం బారిన పడిన బాధితులను పరామర్శ
- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ నీలం మధు ముదిరాజ్

**గుమ్మడిదల, డిసెంబర్ 13 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి కాంగ్రెస్ ఇల్లు దగ్ధమైన కార్యకర్త కుమ్మరి ప్రశాంత్, అనారోగ్యంతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న మంగలి విష్ణు, గాండ్ల జగదీష్, బొడ్డు వికాస్ ఇళ్లకు వెళ్లి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పరామర్శించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన విషయం తెలుసుకున్న నీలం మధు శనివారం ఉదయం బాధిత కుటుంబ సభ్యులను, అనారోగ్యం బారిన పడిన వారిని పరామర్శించారు. ఇల్లు దగ్ధం అయిన కుమ్మరి ప్రశాంత్ కుటుంబ సభ్యులకు యాబై వేల ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ కొరివి రాణి సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు, బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, జైశంకర్ గౌడ్, మద్ది వీరారెడ్డి, మూడు చింతల నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అశోక్ ,మహేష్, గ్యారాల మల్లేష్, వీరేశ్, తుడుం శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు, మురళి గౌడ్, శివ, నవీన్, కిరణ్, కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జీఎఫ్ అండర్ 14లో ప్రతిభ కనబరిచిన విజ్ఞాన్ మోడల్ విద్యార్థులు




**సదాశివపేట. డిసెంబర్ 13. (సిరి న్యూస్) :**తెలంగాణ రాష్ట్ర స్థాయిలో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం మేకనం పల్లి లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ అండర్ 14 లో 22 వెయిట్ కేటగిరీలో బాలికల విభాగంలో సదాశివపేట పట్టణంలోని విజ్ఞాన్ మోడల్ హై స్కూల్ కు చెందిన కె.అశ్విక విద్యార్థిని విజయం సాధించి బంగారు పతకం సాధించింది జాతీయ స్థాయిలో మధ్యప్రదేశ్లోని ఇండోర్ సిటీలో జరగబోయే అండర్ 14, 22 వెయిట్ కేటగిరిలో బాలికల విభాగంలో సెలెక్ట్ అయింది ఈ పోటీలు ఆదివారం నుండి శుక్రవారం వరకు జరుగుతాయి. విజ్ఞాన్ పాఠశాలకు చెందిన అశ్వికను తెలంగాణ స్టేట్ జె కే ఏ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అయిన శంకర్ గౌడ్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు. సంగారెడ్డి జిల్లా జే కే ఏ చోట కాన్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విద్యార్థిని అభినందించడం జరిగింది.

# స్వల్ప ఓట్లతో ఓడిపోయిన నర్సింలుని పరామర్శించిన నీలం మధు

- ఈ ఓటమి రేపటి విజయానికి నాంది
- ఎన్నికల్లో గెలుపోటములు సహజాం
- ఓడిన అభ్యర్థులను పరామర్శ



**గుమ్మడిదల రూరల్, డిసెంబర్ 13 ( సిరి న్యూస్) :** సర్పంచ్ అభ్యర్థి యాట నర్సింలు నుంచి పరిస్థితులను అడిగి తెలుసుకున్నా నీలం మధు ప్రస్తుత రాజకీయాలలో గెలుపు ఓటమి అనేది సహజమే అన్నారు. ఓటమి చెందామని బాధపడకుండా ఉండాలని రేపటి విజయానికి నాంది పలుకుతుందన్నారు. అభ్యర్థులు నాయకులు ధైర్యంగా ముందుకు సాగుతూ మరింత అభివృద్ధిలోకి తీసుకుపోదాం అన్నారు ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి ఎదురైన కుంగిపోకుండా ప్రజల పక్షాన పని చేయాలని నీలం మధు ముదిరాజ్ తెలిపారు శనివారం గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన సర్పంచ్ అభ్యర్థి యట నర్సింలు తో పాటు విజయం సాధించిన ఉపసర్పంచ్ ఏడు మంది వార్డు మెంబర్లతో నర్సింలు నివాసంలో కలిశారు.. మంబాపూర్ పంచాయతీలో మొత్తం ఎనిమిది వార్డులను కైవసం చేసుకున్నామని కానీ సర్పంచ్ అభ్యర్థి స్వల్ప తేడాతో పరాజయం చెందారని వివరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల్లో చివరి వరకు పోరాడి ప్రజల మన్ననలు పొందారని, మీ పోరాటం గొప్పదని అభినందించారు. ఓటమితో కుంగిపోకుండా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందచేస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నర్సింలు, ఉపసర్పంచ్ తో పాటు 7 మంది వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం చేసి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కమ్మరి ప్రవీణ అశోక్ చారి వార్డు సభ్యులు సంపంగి రవి కొత్తపేట కృష్ణ ఇస్తారి భాస్కర్ కొండని విజయ్ మల్లేపల్లి యాదమ్మ రచమల్ల రాజు గౌడ్ కొండని లీలావతి మాజీ సర్పంచ్ నర్సింలు తలారి మేఘ రాజు తిరుపతి కంజర్ల మల్లేష్ నర్సింలు హనుమత్ పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట డిసెంబర్ 13 (సిరి న్యూస్) :**సదాశివపేట మండలంలోని మాలపాడు గ్రామం బిఆర్ఎస్ పార్టీ నుండి నూతనంగా సర్పంచ్ గా గెలుపొందిన దేవుని సంతోష్‌గౌడ్ కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ క్యాంప్ ఆఫీసులో శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మలపాడు సర్పంచ్ దేవుని సంతోష్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాలపాడు గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో సర్పంచ్ గా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజన్నల మొగులయ్య, వార్డు మెంబర్లు కలీం, ప్రభు, పులమ్మ, రవి గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ , మల్లేశం, అంసమ్మ, శేఖర్, దస్తగిరి, మానయ్య, మోహన్, యాదయ్య, శేకర్ ,ప్రవీణ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ముక్దుమ్ పటేల్‌కు గ్రామస్తుల సన్మానం



**సదాశివపేట. డిసెంబర్ 13. ( సిరి న్యూస్) :** సూరారం గ్రామంలో ఎన్నికల్లో సర్పంచ్ గా నూతనంగా గెలుపొందిన ముక్దుం పటేల్ గ్రామస్తులు శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సూరారం సర్పంచ్ ముక్దుం పటేల్ మాట్లాడుతూ గ్రామంలోసిసి రోడ్లు, మురికి కాలువల సమస్యలు తొలగించే విధంగా, గ్రామాన్ని మరింతగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ ను సుందరీకరిస్తా

- ప్రజలకు ఉచితంగా త్రాగునీరు అందిస్తా.
- సేవా రంగంలో ముందుంటా..
- వెంకటపూర్ సర్పంచ్ అభ్యర్థిని ఉమా,సంజీవరెడ్డి



మీ అమూల్యమైన ఓటు బ్యాగ్ గుర్తుకువేసి గెలిపించగలరు.



బ్యాగ్ గుర్తుకే మన ఓటు.

**రామాయంపేట, డిసెంబర్ 13(సిరి న్యూస్):** వెంకటాపూర్ గ్రామంలో త్రాగునీటి ప్లాంటు ఏర్పాటు చేసి ప్రజలకు ఐదేళ్లపాటు ఉచితంగా త్రాగునీరు అందిస్తానని సర్పంచ్ అభ్యర్థిని వెంకుగారి ఉమా,సంజీవరెడ్డి హామీ ఇచ్చారు.అంతేగాక గ్రామాన్ని సర్వాంగ సుందరం గా తీర్చిదిద్దుతానన్నారు. తనను ప్రజలు ఆదరించి గెలిపిస్తే నిజాయితీగా పాలన అంధిస్తూ..గామ అభివృద్ధి ఆకాంక్షతో సర్పంచ్ బరిలోకి దిగినట్లు తెలిపారు.అవినీతికి తావు లేకుండా అహర్నిశలు అభివృద్ధి కోసమే శ్రమిస్తానని వెంకు గారి ఉమా సంజీవరెడ్డి పేర్కొన్నారు.

# ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నూతన డివిజన్లు

- పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, డిసెంబర్ 13, (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్ల విభజన ప్రక్రియను జనాభా, ఓటర్ల ప్రాతిపదికన చేపట్టాలని.. పటాన్ చెరు ప్రభుత్వం కేంద్రంగా జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని బల్దియా కార్యాలయంలో కమిషనర్ ని కలిసి నూతన డివిజన్ల ఏర్పాటు పై అభ్యంతరాలను నివేదిక రూపంలో అందించారు.ఈ సందర్భంగా ప్రజలు, పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను కమిషనర్ కు వివరించారు. ప్రధానంగా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో లక్ష 20 వేలకు పైగా ఓటర్లు, రెండు లక్షల జనాభా నివసిస్తుందని తెలిపారు. పాత అమీన్పూర్ మండలం, అమీన్పూర్ మున్సిపల్ కలిపి కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేశారని, పరిపాలన వికేంద్రీకరణ, సౌలభ్యం కోసం కిష్టారెడ్డిపేట, బీరంగూడ, అమీన్పూర్, పిజిఆర్ కాలనీల పేరిట 30 వేల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో తెల్లాపూర్, ముత్తంగి డివిజన్లు ఏర్పాటు చేశారని, వీటి పరిధిలో గల రెండు పడక గదుల ఇళ్ళ సముదాయాల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు అనగా తెల్లాపూర్, వెలిమల, కొల్లూరు, ముత్తంగి పేరు తో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు. తెల్లాపూర్ పరిధిలోని 450 గృహాలు ప్రస్తుతం భారతీ నగర్ డివిజన్ పరిధిలో ఉన్నాయని, వీటిని తిరిగి తెల్లాపూర్ డివిజన్లో కలపాలని కోరారు.ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండే విధంగా పటాన్ చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం సైతం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ అభ్యంతరాలను, సలహాలను, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

# రాయి ఏదో రత్నం ఏదో గమనించి ఓటు వేయండి

- రెండవ విడుత పంచాయితీ ఎన్నికల్లో విజ్ఞత తో ఓటు వేద్దాం
- గ్రామ భవిశత్తు
- గ్రామ ప్రజల చేతుల్లోనే
- అలోచించి ఓటు వేయండి
- అందోల్ మాజీ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**ఆందోల్ డిసెంబర్ 13( సిరిన్యూస్) :** కేసీఆర్ ప్రభుత్వ పాలన లో గ్రామాలు ఆధార్యంగా అభివృద్ధి లోకి వచ్చాయని నేడు గ్రామ పంచాయితీలు నిధులు లేక కొట్టు మిట్టాడు తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నార సవత్సరాలు గడిచిన నయాపైసా ఇవ్వటం లేదన్నా రు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో పల్లె పకృతి వానలు, వైకుంటా దమాలు,ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందించమని పేర్కొన్నారు. నేడు గ్రామాల్లో మంచి నీరు అందటం లేదన్నారు. ఎప్పుడు వస్తుందో తెలియటం లేదన్నారు. ఎక్కడ చుసిన ఓటర్లను ప్రలోబలకు గురిచేస్తూ కాంగ్రెస్ నాయకులు మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల ప్రజలు ప్రజలకు సేవ చేసే మంచి నాయకులను ఎన్నుకోవలని పిలువు నీచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి గ్రామాలను ఆగం చేసింది తప్ప మరొ కటి లేదన్నారు. నాడు కేసీఆర్ పాలన దేశం లో అదేర్శంగా నిలిచి ఎన్నో అవార్డులు పొంధి దన్నారు.అందోల్ నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. నావోడు నీవోడు అని తెలిపిన గ్రామ గ్రామల అభివృద్ధి కోసం అలోచించి ఓట్లు వేయన్నారు. రాష్టంలో రాబోయే ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వమే నన్నారు.



# పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**ఝరాసంగం డిసెంబర్ 13 సిరి న్యూస్ :** రెండో విడత సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికలు ఆదివారం జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రమైన ఝరాసంగంలోని పీఏసీఎస్ ఆవరణలో శనివారం సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఎన్నికల సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలను అందజేశారు. సర్పంచ్ వార్డు మెంబర్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలేట్ పేపర్లను ఎన్నికల సిబ్బంది తీసుకొని వారికి కేటాయించిన పంచాయతీలకు వాహనాలలో తరలించారు. మండలంలో 31 పంచాయతీలు, 516 వార్డు మెంబర్లకు ఈ ఎన్నికలు జరగనున్నాయి. వీటికి 274 మంది పిఓ, 320 ఓపిఓ లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా అడిషనల్ ఎస్పీ-1, డి.ఎస్పి-2, సిఐలు 3, ఎస్ఐ లు-13, హెడ్ కానిస్టేబుల్స్-30, కానిస్టేబుల్స్-93 మందిని నియమించడం జరిగిందని ఆర్డీవో దేవుజ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో మంజుల, డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాటా జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ



**గుమ్మడిదల, డిసెంబర్ 13 (సిరి న్యూస్):** పఠాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాషా బాయ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజాత్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లు మల్లారెడ్డి, ఇప్ప నర్సింహా రెడ్డి, జుర్రు వెంకటేష్, గడ్డం యాదగిరి, బొడ్డు వీరేష్, కే యస్ జి యువసేన మండల అధ్యక్షులు పోతురాజు సుధాకర్, సాకలి మురళి, సందీప్, గణేష్,నర్సింగ్ రావు, కాంతి, స్వామి, గ్రామ నాయకులు బాల్ రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.






# ప్రచార పర్వంలో దూసుకుపోతున్న అప్పాజీపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గజినీ వెంకట్ గౌడ్

**కొల్చారం డిసెంబర్ 13 ( సిరి న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి గజిని వెంకట్ గౌడ్ ప్రచారం నుండి అపూర్వస్పందన లభిస్తుంది శనివారం నాడు ఉదయం నుండి సాయంత్రం రాత్రి వరకు ప్రచారం నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేసిందని అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని గజినీ వెంకట్ గౌడ్ ఈ సందర్భంగా అన్నారు ఈయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

---

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి




**మనోహరాబాద్, డిసెంబర్ 13. సిరి న్యూస్)** ఈరోజు జరిగే సర్పంచ్ ఎన్నికలలో ఈసారి అవకాశం ఇచ్చి కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచిగా గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తుమ్మల పుష్పలత వెంకటేశ్వరరావు యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లపాటు గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, వంటేరు ప్రతాపరెడ్డిల సహాయ సహకారాల వల్ల కాళ్లకల్ గ్రామం పదేళ్ల కాలంలో అభివృద్ధి చెందిందని ప్రజలకు వివరించారు. ఈరోజు వేసే మీ ఓటు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు నిస్తుందని ఆమె గుర్తు చేశారు.

---

## ఈరోజు వేసే ఓటు ఐదేళ్ల భవిష్యత్తుకు పునాదులు

- కాళ్లకల్ సర్పంచ్ అభ్యర్థి మౌనిక

**మనోహరాబాద్, డిసెంబర్ 13. సిరి న్యూస్.** ఈరోజు మీరు వేసే ఓటు కాళ్లకల్ గ్రామానికి ఐదేళ్ల భవిష్యత్తుకు పునాదులు వేసినట్టు అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పురం మౌనిక రవీందర్ ముదిరాజ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఐదేళ్ల కాలంలో గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి కృషి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అలాగే ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.





# కాంగ్రెస్ ను ప్రజలు నమ్మరు..

## బీఆర్ఎస్‌ను ఢిల్లీలో కాదు.. గల్లీలో లేదు

- బీజేపీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలభివృద్ధి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**వెల్దుర్తి,డిసెంబర్ 13,(సిరి న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ డిల్లీ లో లేదు. గల్లీలో లేదని మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శించారు.బిజెపి అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలభివృద్ధి చెందుతాయన్నారు. శనివారం వెల్దుర్తి మండలం లో బిజెపి అభ్యర్థుల తరఫున ప్రచారం చేసిన మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఓటు హక్కును కొనడం అంటే అభివృద్ధిని అడ్డుకున్నట్టేనన్నారు. సర్పంచ్ స్థానానికి బీజెపి నుండి పోటీ చేసే అభ్యర్థులు గ్రామ అభివృద్ధి కోసం మాత్రం పాటుపడగలరని తెలిపారు. బిజెపి నుంచి పోటీ చేసే అభ్యర్థులు యువకులు ఔత్సాహికులు ఉన్నారని, దేశం కోసం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతారన్నారు. బి ఆర్ యస్ వాళ్లు గల్లీలో లేరు ఢిల్లీలో లేరని విమర్శించారు. కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే టట్టు లేరు అని అన్నారు.పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగ పడే రీతిలో పనిచేయలేదని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధికి వచ్చే ఐదు కోట్ల రూపాయల్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు.గ్రామాల్లో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం వరకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుండే నిధులు రావాలని, బీజేపీ సర్పంచ్ లను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. 15 ఆర్థిక సంఘం నుండి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సీసి రోడ్లు మురుగు కాలువలు కల్వర్టు కోసం నిధులు వస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 3500 కోట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎలక్షన్స్ పెట్టాల్సి వచ్చిందన్నారు.పార్టీలకు, కులాల అతీతంగ బిజెపి సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వెల్దుర్తి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి దండెం ఆదర్శ్ ఏ పదవి లేకున్నా స్వచందగా గ్రామం లో ఉన్న కోతులను పట్టిస్తున్నాడు అంటే మరి సర్పంచ్ గా గెలుస్తే ఏ విదంగా పనిచేస్తాడో అలోచించి ఓటు వేయండి అని అన్నారు. అలాగే చేరిలా గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిన్నింగి దుర్గమ్మ ను భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు. ఎలక్షన్ ఐపోయాక గ్రామానికి అరునెల్లలో రోడ్డు వేయిస్తా అని మాట ఇచ్చారు. మండలం లోని ప్రతి పంచాయతీ పరిధిలో వార్డ్ మెంబర్ నుండి సర్పంచి స్థానాలు బీజేపీ పార్టీ గెలిచి తీరుతామని దీమా వ్యక్తం చేశారు.భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం బిజెపి అని ధీమావ్యక్తంచేశారు. బిజెపి కార్యకర్తలు అభ్యర్థులు దితరులు పాల్గొన్నారు.

# భారీ పోలీస్ బందోబస్తు



**తూప్రాన్ డిసెంబర్ సిరి 13 న్యూస్) :** తూప్రాన్ మండలంలో స్థానిక సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున సోమవారం రోజు పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన తూప్రాన్ ఎస్ఐ శివానందం కార్యక్రమానికి హాజరైన జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ ఎలక్షన్లను ఉద్దేశించి మాట్లాడుతూ తూప్రాన్ మండలంలో గొడవలుజరిగే గ్రామాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఆవంచనియ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఓటింగ్ కేంద్రాల వద్ద వరస క్రమ పద్ధతిని పాటించే విధంగా పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరాన్ని మార్కింగ్ ఏర్పాటు చేయాలని ఓటింగ్ కేంద్రాల వద్ద ప్రచారాలు చేయరాదని పోలీస్ అధికారులకు ప్రజలు నాయకులు సహకరించాలని ప్రశాంతమైన వాతావరణంలో ఎలక్షన్లు జరిగే విధంగా అందరూ సహకరించాలని గతంలో గ్రామాలలో జరిగిన ఎలక్షన్స్ లో జరిగిన గొడవలను దృష్టిలో పెట్టుకొని అధిక బలగాలను ఏర్పాటు చేయాలని ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు నాయకులకు మంచితనంగా చెప్పాలి గతంలో గొడవలకు కారణమైన వారిపైన గట్టి నిఘ పెట్టి ఉంచాలని ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ తూప్రాన్ ఎస్ఐ శివానందం ఆర్ ఐ రామకృష్ణ ఎస్ఐ2జ్యోతి ఎస్ఐ2యాదగిరి ఎ ఎస్ఐ లు మాణిక్ ప్రభు వాణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..



# చిలిపిచేడ్ మండలంలో వాహనాలు తనిఖీలు



**చిలిపిచేడ్ డిసెంబర్ 13 (సిరి న్యూస్) :** స్థానిక సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎఫ్ ఎస్టి బృందం సూచించారు.చిలిపిచేడ్ మండల పరిధిలోని పలు గ్రామాలలో వాహనాల తనిఖీలు చేపట్టారు మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లను కొనుగోలు చేసేందుకు డబ్బు మద్యం తరలించకుండా ప్రత్యేక బృందం తనిఖీలు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఎక్కడైనా మద్యం డబ్బు పంపించేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డబ్బు మద్యం ప్రజలకు అందిస్తే సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు టెర్రర్ ప్రమాదంలో నలుగురు మృతి





**పెద్ద శంకరంపేట డిసెంబర్ 13 సిరి న్యూస్) :** రోడ్డు ప్రమాదం లో స్పాట్ లోనే నలుగురు దుర్మరణం పాలైన హృదయ విదారక ఘటన మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల పరిధిలో ఇవాళ రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ మండలం మాగీ గ్రామానికి చెందిన లింగమయ్య, సాయమ్మ, సాయిలు, మానసలు పంచాయతీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు బైక్‌పై స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే వారి బైక్ కోలపల్లి గ్రామ శివారులోకి రాగానే గుర్తు తెలియని ఓ వాహనం వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో నలుగురు తీవ్ర గాయాలతో రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయి తీవ్ర గాయాలతో స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సమాచారం మేరకు పెద్ద శంకరంపేట పీఎస్ పరిధిలోని ఎస్సై ప్రవీణ్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు వారు కేసు నమోదు చేసుకుని మృతుల కుటుంబాలకు సమాచారం అందజేసే పనిలో నిమగ్నమయ్యారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.